TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 68 సోమవారం, ఏప్రిల్ 06, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

# ప్రభుత్వానికి సీజేఐ అభినందనలు



**రంగారెడ్డి జిల్లా :** రాజేంద్రనగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైకోర్టు రెండో జోన్ భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకుస్థాపన చేసే ప్రదేశానికి చేరుకున్న జస్టిస్ సూర్యకాంత్?కు రేవంత్ రెడ్డి సహా న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీజేఐ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించిన నమూనాలను పరిశీలించారు. నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేద పండితుల సమక్షంలో జరిపిన శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడారు. దాదాపు 23 ఏళ్ల సుదీర్ఘ కాలంగా న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే హైకోర్టు జోన్-1 భవన కాంప్లెక్స్ నిర్మాణంలో ఉందని, ప్రస్తుతం హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ అని, కోర్టు గది వెనక మరో ప్రపంచం ఉంటుందని తెలిపారు. కోర్టు కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయని, జడ్జిల నివాస సముదాయాల్లో కార్యకలాపాలు నడుస్తూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతోందని కితాబిచ్చారు.జ్యుడీషియరీ వ్యవస్థ నిర్మాణంలో సానుకూల దృక్పథంతో సాగుతున్నారు. ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు అనేది రాజ్యాంగ బాధ్యత. కోర్టు ఏర్పాటు న్యాయ అవసరమే కాదు, నిబద్ధతతో ఏర్పాటు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జోన్ -1 నిర్మాణం బాగా జరుగుతోంది. జ్యుడీషియరీ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు వెళ్లాల్సి ఉంది. వందేళ్ల అవసరాలకు తగిన విధంగా మౌలిక సౌకర్యాల కల్పన తప్పనిసరి. - సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ఈ ప్రాజెక్టు ఓ గొప్ప అవకాశం : హైకోర్టు భవన నిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ నాయకుల జీవితాల్లో ఇలాంటి సందర్భం అరుదుగా వస్తుందన్నారు. ప్రార్థనా మందిరాల నిర్మాణంలో పాల్గొనడం అరుదుగా వస్తుందని, హైకోర్టు కాంప్లెక్స్ అనేది అన్ని వర్గాల ప్రజలకు ఆలయం వంటిదని వ్యాఖ్యానించారు. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేస్తాయన్న సీఎం, సామాన్య ప్రజలు న్యాయం కోసం చివరగా కోర్టు తలుపు తడతారన్నారు. హైకోర్టు కాంప్లెక్స్ ప్రాజెక్టు చేపట్టడం తనకు, తమ ప్రభుత్వానికి గొప్ప అవకాశంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌కు బబ్బర్ షేర్ ప్రచారం

**- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు**



**అసోం:** అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు."6 గిరిజన జాతులకు ఎస్టీ హోదా కల్పిస్తాం. తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే మొదటిపని నెలవారీ నగదు బదిలీ కింద ప్రతి మహిళ ఖాతాలో డబ్బు జమ చేస్తాం. చిరు వ్యాపారం చేయాలనుకునే మహిళల ఖాతాలో 50వేలు జమచేస్తాం. వందరోజుల్లో జుబీన్ గార్గ్ కేసులో విచారణ జరిపి బాధ్యులకు శిక్షపడేలా చూస్తాం. కాంగ్రెస్ బబ్బర్ షేర్ ప్రచారం చేస్తున్నాడని మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు"

### కేరళ ఎన్నికలపై పశ్చిమాసియా

# యుద్ధ ప్రభావం



**కేరళ :** ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. కేరళ ఆర్థిక వ్యవస్థకు 'గల్ఫ్ దేశాలే' ప్రాణాధారం. కానీ ఇప్పుడు అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆర్థిక వ్యవస్థనే కాదు, కేరళ ఎన్నికల ఫలితాలను సైతం శాసించేలా కనిపిస్తోంది. ఓట్లు వేసేందుకు స్వదేశానికి వచ్చే ప్రవాస భారతీయుల సంఖ్య భారీగా పడిపోతుండటంతో నువ్వా నేనా అన్నట్లు అనేక నియోజకవర్గాల్లో పోటీ నెలకొంది. కాగా, ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే అధికారం నిలబెట్టుకోవడానికి ఎల్?డీఎఫ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్?? సైతం గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మరోవైపు, బీజేపీ కూడా ఈ సారి ఎన్నికల్లో విజయం సాధించాలని శాయశక్తులా పోరాడుతోంది.? మరి ఈ పరిస్థితుల్లో గల్ఫ్ యుద్ధం కేరళ ఎన్నికల ముఖచిత్రాన్ని ఎలా మార్చేస్తుందో ఈ కథనంలో చూద్దాం.గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!సాధారణంగా కేరళ ఎన్నికలు వస్తున్నాయంటే చాలు గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మందికి పైగా ప్రవాస భారతీయులు ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య అనూహ్యంగా 5,000 కంటే దిగువకు పడిపోతుందని అంచనా. యుద్ధం కారణంగా ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు, గగనతల ఆంక్షలతో విమాన సర్వీసుల రద్దు, గల్ఫ్ దేశాల్లో తలెత్తిన సెలవుల సంక్షోభం దీనికి ప్రధాన కారణాలు. యుద్ధ భయంతో దుబాయ్, దోహా తదితర ప్రాంతాల్లోని కంపెనీలు తమ ఉద్యోగుల సెలవులను కేవలం 10-12 రోజులకు కుదించాయి. దీంతో ఒక్క ఓటు కోసం వేలకు వేలు ఖర్చుపెట్టుకుని కేరళ రావడం ప్రవాసులకు ఆర్థికంగా పెను భారంగా మారింది. ఏకంగా 2.4 లక్షల మంది ఓవర్సీస్ ఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఈసారి పోలింగ్ బూత్‌లకు వచ్చేవారి సంఖ్య రికార్డు స్థాయిలో పడిపోనుంది.కేరళ రాజకీయాల్లో కేవలం వందల ఓట్ల తేడాతోనే అభ్యర్థుల తలరాతలు మారుతుంటాయి. ప్రవాస ఓటర్ల రాక తగ్గడం స్వింగ్ సీట్లలో భారీ ప్రభావం చూపనుంది. ముఖ్యంగా వడకర, నాదాపురం, పొన్నాని, చావక్కాడ్ లాంటి నియోజకవర్గాల్లో ప్రవాస ఓటర్ల ప్రభావం అత్యధికం. గతంలో ముస్లిం లీగ్ , యూడీఎఫ్ అనుబంధ సంస్థలు ఫ్లైట్స్ బుక్ చేసి మరీ ఓటర్లను రప్పించేవి. కానీ ఇప్పుడు ఈ ఓటర్లు గల్ఫ్‌కే పరిమితం కావడం యూడీఎఫ్‌నకు గట్టి ఎదురుదెబ్బగా మారే అవకాశముంది. ఇదే అదనుగా ఆయా స్థానాల్లో పట్టు సాధించాలని ఎల్‌డీఎఫ్, ఎన్‌డీఏ కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి.

### ఆ ఐదు తీర్మానాలు

## పరిష్కరించాల్సిందే



**హైదరాబాద్:** సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు. జెండాలన్నీ పక్కన పెట్టి కార్మికుడికి మంచి చేయటమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా కవిత మాట్లాడారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ..'సింగరేణిపై రేవంత్ సర్కార్‌కు అవగాహన లేదు. నైనీ బ్లాక్‌కు సంబంధించి మన కార్మికులు చేసిన ఆందోళనతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

### ఏ ఎన్నికలు జరిగినా ఏ పార్టీతో

# పొత్తు పెట్టుకోం



**జనగామ, ఏప్రిల్ 05:** రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో జరిగిన బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఆదివారం జనగామలో టీ బీజేపీ చీఫ్ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని విధాల ఈ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రమే నగదు ఇస్తుందని వివరించారు. రాష్టంలో ఎక్కడ చూసినా అవినీతి పేరుకు పోయిందంటూ ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో ఎవ్వరు కూడా తృప్తిగా లేరన్నారు.ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు యుద్ధాలతో ఇబ్బంది పడుతున్నారు కానీ.. దేశంలో మోదీ నాయకత్వంలో మాత్రం ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ కొరత లేకున్నా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందంటూ ఫేక్ ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌పై ఎన్ రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో లాక్ డైన్లు, బ్రేక్ డౌన్లు ఉండవని ఎన్ రాంచందర్ రావు తెలిపారు.

### బట్టలు మార్చినంత ఈజీగా

# పార్టీలు మార్చను



**హైదరాబాద్, ఏప్రిల్ 05:** బట్టలు మార్చినంత ఈజీగా తాను పార్టీలు మారను అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారు. నేటికి బీఆర్ఎస్ నుంచి తనను కేసీఆర్ మెడ పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బీఆర్ఎస్ నిరంకుశ విధానాలు నచ్చకనే.. తాను బయటకు వచ్చానన్నారు. అదే విధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి లాంటి నేతలు సైతం ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు.ఏ పార్టీలో అయినా పోటీ ఉంటుందని ఎంపీ ఈటల అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఏదో ఆశించి పార్టీ మారినట్లు కొంత మంది తనపై ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ తప్పు అని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఈ సందర్భంగా ఈటల గుర్తు చేసుకున్నారు. రాజేంద్ర నీలాంటి పోటెన్షియల్ ఉన్న లీడర్ తమ పార్టీలోకి రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు.పార్టీ మారే విధానంలో తాను చేసింది కరెక్ట్ అనుకోవడం లేదని ఎంపీ ఈటల అభిప్రాయపడ్డారు. కానీ అప్పటి పరిస్థితుల్లో పార్టీ మారక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. తాను నిత్యం సోషల్ మీడియాలో ఉండే వ్యక్తిని కాదని.. ప్రజలతో ఉండే మనిషినని చెప్పారు. పార్టీ నుంచి బయటకు పంపే క్రమంలో తనను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని.. మొత్తం వ్యవస్థను చేతిలో పెట్టుకొని తనను అత్యంత దారుణంగా అవమానించారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్లీ తాను అదే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తాననే ప్రచారం సాగుతోందని మండిపడ్డారు.


## ఖానాపూర్ చైర్‌పర్సన్‌గా అంకం మౌనిక




**నిర్మల్:** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠంపై నెలకొన్న ఉత్కంఠకు ఆదివారం తెరపడింది. అనూహ్య రాజకీయ పరిణామాల మధ్య భారతీయ జనతా పార్టీ (బిజెపి), బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీకి చెందిన అంకం మౌనిక ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితంతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి.ఉత్కంఠ రేపిన వార్డుల లెక్కలు ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. బీఆర్ఎస్: 4 స్థానాలు బీజేపీ: 4 స్థానాలు కాంగ్రెస్: 3 స్థానాలు స్వతంత్ర అభ్యర్థి: 1 స్థానం అధికార పార్టీ కాంగ్రెస్‌కు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు 'ఎక్స్ అఫిషియో' సభ్యుడిగా మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీ బలం నాలుగుకు చేరుకుంది. దీంతో చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే అంశంపై గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చ సాగింది. స్వతంత్ర అభ్యర్థి ఎటు మొగ్గు చూపుతారో అన్న ఆందోళన అన్ని పార్టీల్లోనూ నెలకొంది. అనూహ్యంగా చేతులు కలిపిన బీజేపీ బీఆర్ఎస్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ దక్కించుకోకుండా అడ్డుకోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. రాష్ట్ర స్థాయి లో ప్రత్యర్థులగా ఉన్న ఈ రెండు పార్టీలు, స్థానిక సంస్థలో మాత్రం చేతులు కలపడం విశేషం. బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు కౌన్సిలర్లు బీజేపీ అభ్యర్థి అంకం మౌనికకు మద్దతు తెలప దంతో, ఆమెకు అవసరమైన మెజారిటీ లభించి ంది. దీంతో ఎన్నికల అధికారులు అంకం మౌనికను చైర్‌పర్సన్‌గా అధికారికంగా ప్రకటించారు.

### పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి

# ఒక న్యాయమా




**హైదరాబాద్ :** పత్రికల్లో వార్తలు వచ్చినా, పేద రైతులు వెళ్లి దరఖాస్తులు ఇచ్చినా హైడ్రా కళ్లు మూసుకుం దంటే.. పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ..శని, ఆదివారాలు వస్తే పేదల ఇళ్లు కూలగొట్టే జీవో 99 హైడ్రా.. 7 వేల కోట్ల భూ కుంభకోణాన్ని ఎందుకు ఆపడం లేదు..? అని ప్రశ్నించారు.నేను చెరువులను కాపాడుతు న్నానని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా..? ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట (ఖీూ), 6 ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నీ ఈ కంపెనీలు ధ్వంసం చేశాయి. లచ్చమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మగ్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా రంగనాథ్‌కు ఎందుకు వినిపించడం లేదన్నారు. రేపు ఉదయం కల్లా హైడ్రా రంగనాథ్ అక్కడకు వెళ్లి చర్యలు తీసుకోకపోతే.. ఎమ్మెల్యేలతో కలిసి మా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అక్కడికి వెళ్తాం. అంతేకాకుండా అక్కడ ఉన్న 80 నుంచి 100 ఎకరాల గుట్టలను 12 ఎకరాలు లింగమయ్య గుట్ట మినహా మిగతాదంతా మింగేశారు.

# ముదిరాజులను బీసీ -డి నుంచి బి సి -ఏ లోకి మార్చాలి.

**మన మహతి న్యూస్ ప్రతినిధి** పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప ముదిరాజ్ హాలో ముదిరాజ్ చలో గాంధీభవన్ ముట్టడి కార్యక్రమం పోస్టర్ ను పాలమూరు యూనివర్సిటీ వేదికగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప ముదిరాజ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో బీసీలు అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీడీ నుంచి బీసీఏ కి మారుస్తానని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేడు దాని విస్మరించింది తద్వారా ముదిరాజ్ యువతకు విద్యా ఉద్యోగాల్లో తీవ్రమైన అన్యానికి అసమానతలకు గురవుతున్నారు అదేవిధంగా సామాజిక ఆర్థిక రాజకీయపరంగా ముదిరాజుల వివక్షతకు గురి కాబడుతున్నారు కావున బిసి-డి నుంచి బీసీఏకు వెంటనే మార్చాలని అన్నారు అదేవిధంగా మత్స్య శాఖలో సామాన్య మత్స్యకారుడికి లైసెన్సులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలో తీవ్రమైన అన్యాయానికి




గురి కావడం జరుగుతుంది. లంచాలు లేకుండా పనులు జరగడంలేదని మత్స్యకారులు బాధపడుతున్నారన్నారు. కావున మత్స్యకారులకు లైసెన్సులు ప్రభుత్వ పథకాలు అందించడంలో సరైన న్యాయం జరగాలని అన్నారు అదేవిధంగా మత్స్యశాఖలో నిధుల దుర్వినియోగం జరుగుతుందని వారిని వెంటనే గుర్తించి శిక్షించాలని అన్నారు అదేవిధంగా కోకాపేటలో ముదిరాజ్ పవనాన్ని వెంటనే నిర్మించాలని దీనికి పండుగల సాయన్న భవనంగా నామకరణం చేయాలని పలు రకాల డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముదిరాజ్ చైతన్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్ ముదిరాజ్ గారు హాజరయ్యారు. మరియుశ్రీకాంత్ ముదిరాజ్ డిఎస్పి జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షుడు వెంకట్ ముదిరాజ్ శ్రీ శామ్ ముదిరాజ్ శ్రీకాంత్ అదేవిధంగా పియూజేఏసీ అధ్యక్షుడు నరేందర్ బి ఆర్ ఎస్ పి అధ్యక్షుడు పవన్ కుమార్ పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం సభ్యులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాగనూర్ లో రోడ్డు ప్రమాదం వ్యక్తికి తీవ్ర గాయాలు







**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డా. సురేష్ కుమార్ ఇంటి సమీపంలోని సర్కిల్ వద్ద రాంగ్ రూట్లో వచ్చిన లారీ, బైకు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో వర్కూర్ గ్రామానికి చెందిన రవికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు వెలుగు సంఘంలో వీవోఏగా విధులు నిర్వహిస్తున్నారు. స్థానికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అణగారిన వర్గాల మార్గదర్శకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ : కొత్తగూడెం మేయర్ మూడు గణేష్.

**పాల్వంచలో ఘనంగా భారత ఉప ప్రధాని వేడుకలు.**

**మన మహతి న్యూస్ పాల్వంచ**

అణగారిన వర్గాల ప్రజలు. ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో ముందుండాలని మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మార్గదర్శకుడుగా నిలిచిన మహనీయుడని కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ కొనియాడారు.. పాల్వంచ ప్రధాన సెంటర్లోని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మేయర్ మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా. రక్షణ శాఖ మంత్రిత్వంలో దేశ ప్రజల కోసం తను చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. దళితుల అభ్యున్నత కోసం అప్పటి ప్రభుత్వంలో చేసిన సంస్కరణలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పాత్ర మరిచిపోలేనిది అన్నారు. ఈనాటి సమాజంలో ఆర్థిక. రాజకీయ. ఉద్యోగ రంగాలలో కొంతమేరకైనా దళితులు ముందున్నారంటే మహనీయుల త్యాగాలేనని అన్నారు. సిపిఐ పార్టీజిల్లా కార్యదర్శి సాబీర్ భాష మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ తన వంతు కృషి చేశారన్నారు. స్వతంత్ర ఉద్యమంలో దేశ ప్రజల తరపున పోరాడిన వ్యక్తిగా నిలిచాడని చెప్పారు. అంబేద్కర్ భవనానికి అవసరమైన నిధులను ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు ద్వారా నిధులు మంజూరి చేపిస్తామని అన్నారు. డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను ముందు తీసుకొని వెళ్లాలని గుర్తు చేశారు , డాక్టర్ బాబు



జగ్జీవన్ రామ్ సేవా సమితి అధ్యక్షులు దండోరా శ్రీను, గౌరవ అధ్యక్షులు కార్పొరేటర్ కాల్వ భాస్కర్, కొత్తపల్లి సోమయ్య,గుర్రం వెంకట రత్నం, కత్తి శ్రీను,గజ్జి శ్రీను, రమేష్ రాథోడ్. ఆధ్వర్యంలో ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్పొరేటర్ కొత్వలా లలిత కేక్ కట్ చేసి అందరికీ ధన్యవాదములు తెలిపారు, రమేష్ రాథోడ్ మాట్లాడుతూ,లి......బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం కోసం ఆయన చూపిన దృక్పథం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయన ఆలోచనలు, విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్లు విశ్వం, ఆడుసుమల్లి సాయిబాబు,సుగుణ,,సింధు, కాల్వ భాస్కర్, గుట్టం విజయ్ కుమార్, శ్రీనివాస్ ,తపస్విలను కమిటీ సభ్యులు ను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో పలు పార్టీలకు చెందిన నాయకులు.కిలారు నాగేశ్వరావు, కొండేం వెంకన్న, చేకూరు అశోక్,ట్రేడ్ యూనియన్. ఉద్యోగ సంఘాల నాయకులు ముత్యాల విశ్వనాథము, పూర్ణ, నరాటి ప్రసాద్, ఇనుపనూరి కుమార్, యస్కె బాషా, చేకూరు భాగ్యలక్ష్మి, బోగిని సందీప్, నిమ్మల రాంబాబు, శ్రీను, దేవీలాల్ గుగులోత్,ఉప్పుశెట్టి రాహుల్,సమ్మయ్య, దాసరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు..కార్పొరేటర్ విజయలక్ష్మి కుమారుడు మృతికి సంతాపం.. పాల్వంచ 34వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి పట్ల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవా సమితి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపింది. వైద్యశాలలో చికిత్స పొందుతున్న కార్పొరేటర్ విజయలక్ష్మి పరామర్శించారు. మృతి చెందిన విజయలక్ష్మి కుమారుడు విక్కీ మృతదేహాన్ని సేవా సమితి కమిటీ సభ్యులు సందర్శించి నివాళులర్పించారు.

# త్రియేక దేవార్చనాలయంలో ఈస్టర్ పండుగ సందర్భంగా మొక్కలు పంపిణీ.

**- పాల్గొన్న ఫాస్టర్ అమృతా రావు మరియు బాలు నాయక్**

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం సాటివారిగూడెంలోని త్రియేక దేవార్చనాలయంలో ఏటిఈసీ జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే విద్యా సామగ్రితో పాటు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ యు. అమృత రావు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దారి తీస్తాయని అన్నారు. అలాగే విద్యతోనే భవిష్యత్తు బలపడుతుందని, ప్రతి విద్యార్థి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చర్చి సభ్యులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులుపాస్టర్ డేవిడ్ రాజ్ వెంకటరావు, రమేష్, రాంబాబు,లక్ష్మణ్ నాయక్, నవీన్ చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్లాత్ బ్యాగుల పంపిణీ చేసిన భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

**పాల్గొన్న ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతీ రత్నాకర్**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐక్య తల్లిదండ్రుల సంఘం పర్యావరణ పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ గ్రంథాలయ కమిటీ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా హాజరై బ్యాగులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించడం మన బాధ్యత అని అన్నారు. క్లాత్, జ్యూట్ బ్యాగుల వినియోగం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మారుతీ రత్నాకర్, సోమయ్య, నయీం, వేణు మహేష్ గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో ఉచిత వైద్య శిబిరం -- ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర సర్కిల్ ఏప్రిల్ 5**

కీసర డివిజన్-1 పరిధిలోని కీసర గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. తుడుం శ్రీనివాస్ గారి ఆహ్వానంతో అరహ ఐ కేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు, రక్తపోటు (బీపీ) చెకప్‌లు నిర్వహించారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కంటి సంబంధిత సమస్యలు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు మరియు ఆరోగ్య సూచనలు అందించారు. ముందస్తు గుర్తింపుతో వ్యాధులను నియంత్రించవచ్చని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి గారు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. శిబిరానికి హాజరైన ప్రజల సౌకర్యార్థం మంచినీటి ఏర్పాట్లు కూడా చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్, కీసర బంగారమైసమ్మ దేవాలయ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు మొరుగు రవీందర్, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు రాగుల రమేష్ ముదిరాజ్, తుడుం ఆగమయ్య, కుంటోల్ల ఆంజనేయులు, మొరుగు సురేష్, నారాయణ, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరం విశేష స్పందన పొందింది. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకోవడం కార్యక్రమం విజయాన్ని సూచిస్తోంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

# కొల్పూరు వద్ద.700 కోట్లతో మినీ జూరాల ప్రాజెక్టు



**మన మహతి న్యూస్ ప్రతినిధి కృష్ణా** జలాలను వృధా కాకుండా ఒడిసి పట్టుకోవాల్సిన బాధ్యత తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాల పైన ఉందన్నారు రాష్ట్ర క్రీడా, పాడిపరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. ఆదివారం రాయచూర్ లో కర్ణాటక రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమావేశమయ్యారు. కృష్ణా నదికి వరదలు సంభవించినప్పుడు వందల టీఎంసీ ల నీరు సముద్రం లోకి వృధాగా పోతుందని, ఈ నీటిని ఎలా సద్వినియోగ పరచుకోవాలనే అంశం పై ఇరువురు మంత్రులు సుధీర్ఘంగా చర్చించారు. కృష్ణా జలాలను కాపాడుకోగలిగితే మక్తల్ నియోజకవర్గం తో పాటు నారాయణపేట,కొడంగల్ నియోజకవర్గాలకు సాగు, తాగు నీటి అవసరాలు తీర్చవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే మాగనూర్ మండలం కోల్పూర్ గ్రామం వద్ద నుండి ప్రారంభమై అటుపక్క కర్ణాటక కృత్తికొండ గ్రామం మినీ జూరాల ప్రాజెక్టు నిర్మాణం కోసం 700 కోట్ల రూపాయలు,ఎనిమిది మీటర్ల ఎత్తు వరకు నీళ్లు నిలిచే విధంగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించనైనది ఇట్టి కార్యక్రమంలో మాగనూరు కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘన నివాళులు -- సంగారెడ్డిలో విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు.







**సంగారెడ్డి, ఏప్రిల్ 05,మన మహతి న్యూస్ :**

భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం గారు తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారు.అలాగే యువత బాబు జగ్జీవన్ రాం గారి ఆలోచనలు, విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు ,మాజీ కౌన్సిలర్ విష్ణు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు .

# ఫాస్టర్ ఉంగుటూరి అమృత రావు ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవి పల్లి మండలం సాటివారిగూడెంలోని త్రియేక దేవార్చనాలయంలో ఫాస్టర్ ఉంగుటూరి అమృత రావు ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ యేసుక్రీస్తు పునరుత్థానం త్యాగం, ప్రేమ, క్షమకు ప్రతీకగా నిలిచి ప్రపంచానికి శాంతి, నూతన ఆశల సందేశాన్ని అందించిందని తెలిపారు. క్రైస్తవ సోదర సోదరీమణుల జీవితాల్లో ఆనందం, శాంతి, విజయాలు నిండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్ రాజ్, వెంకటరావు, రమేష్, రాంబాబు, బాలు నాయక్, లక్ష్మణ్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ నాయకుల ఘన నివాళులు



**మన మహతి న్యూస్ పాల్వంచ**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త, రాజకీయ నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల నుంచి ఎదిగి "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన ఆయన ఉప ప్రధానిగా సేవలందిస్తూ సమానత్వం కోసం కృషి చేశారని, గ్రామీణ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు నడిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాకూబ్ పాషా, సామాజిక మాధ్యమ సభ్యుడు మంగీలాల్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి హరి సింగ్, కోశాధికారి రాజులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో రమేష్ రాథోడ్‌కు ఘన సన్మానం



**మన మహతి న్యూస్ పాల్వంచ**
పాల్వంచలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్ రాథోడ్‌ను మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత, యస్కె సాబీర్ పాషా, కాల్వ భాస్కర్, దండోరా శ్రీను, అబ్బురామ్, కత్తి శ్రీను, గుర్రం వెంకటేశ్వర్లు, గజ్జి శ్రీను, కొత్వలా శ్రీనివాస్ తదితరులు కొత్తపల్లి సోమయ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని, సమాజ సేవలో ముందుండే వ్యక్తులను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు.

# భద్రాచలం టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**మన మహతి న్యూస్ భద్రాచలం**
భద్రాచలం టీఎస్ యుటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించారు. టి.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా దేశ విజయానికి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టి.వి.ఎస్. ప్రసాద్, భద్రాచలం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, దుమ్ముగూడెం అధ్యక్షుడు ఎ. వెంకటేశ్వర్లు, భద్రాచలం పూర్వ ప్రధాన కార్యదర్శి జి. రామచంద్రరావు, దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షుడు వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహణ.









**సంగారెడ్డి, ఏప్రిల్ 05, మన మహతి న్యూస్ :**భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గశీ .స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త భారత ఉప ప్రధానిగా సేవలందించినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళితుల జీవితాల్లో వెలుగు నింపడానికి పాటు పడ్డారని దళితుల యొక్క జీవన విధాన ప్రమాణాలు మెరుగుపరిచేడానికై వివిధ రాజకీయ పార్టీలు పాటుపడాలని బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ పేర్కొన్నారు. అక్కడికి విచ్చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జుట్ల



చిన్న హనుమంతు బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గరు బాబు జగ్జీవన్ పూలమాలవేసి నివాళులర్పిస్తూ బాబు జగ్జీవన్ ఆలోచనలు అనుగుణంగా పనిచేయాలని కోరారు..డా,,బి అర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య బాబు జగ్జీవన్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు అచ్చప్ప, జుట్ల ఆనంద్ కుమార్,కోశాధికారి కుమార్ విభీషణ్,బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జుట్ల సాగర్,మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్ పెయింటర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి శ్యాము, కావాలి తాయప్ప బిల్డర్,వాకిటి ఆంజనేయులు, వాకిటి నాగేష్ ,నేరడ్గం కృష్ణ,, చెన్న కేశవులు,జుట్ల రమేష్,నవీన్ కుమార్, కురుమూర్తి పాల్గొన్నారు

# సంగారెడ్డిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా



**సంగారెడ్డి, ఏప్రిల్ 5,మన మహతి న్యూస్ :** సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో ఆదివారం ఘన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తరువాత జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమాన హక్కుల కోసం కృషి చేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, యువత ఆయన ఆశయాలను అనుసరించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఆయన ఆశయాలు నేటికీ ప్రేరణనిస్తున్నాయని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన మార్గదర్శకత్వంలో సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# ఘనంగా బాబా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా

మక్తల్ నియోజకవర్గం.భారతదేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానేత, బాబు జగ్జీవన్ రామ్ అని అని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్డు లో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని మంత్రి అన్నారు.ఆయన చూపించిన మార్గం మానత్వం, సామాజిక న్యాయం వకాశాల సమాన పంపిణీకిదారితీసిందని తెలిపారు. దేశ నిర్మాణంలో, వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో గొప్పదని మంత్రి శ్రీహరి అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక



న్యాయం సాధనలో కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి ఆకాంక్షించారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ కమిటీ ర్మన్ రాధా లక్ష్మా రెడ్డి,భారతదేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానేత, బాబు జగ్జీవన్ రామ్ అని అని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్డు లో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని మంత్రి అన్నారు.

# పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనముగా డా" బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.6

పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్ నందు బాబు జగజ్జీవన్ రామ్ 118.వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కూటమి నేతలు.బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ మరియు కూటమి నేతలు.
ఈ సందర్భంగా పలువురు కూటమి నేతలు మాట్లాడుతూ.బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యసమరయోధుడిగా సామాజిక న్యాయానికి కట్టుబడి పని చేసిన మహానాయకుడిగా గుర్తుండిపోతారని తెలిపారు.సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.భారత ఉప ప్రధానిగా బాబు జగజ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆహార భద్రత కార్మిక చట్టాలను చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్.గొప్ప పార్లమెంట్ నేత.30.సంవత్సరాలు సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రి పనిచేసిన రాజకీయ నేత బాబు జగజ్జీవన్ రామ్.సమాన హక్కులు సమాన అవకాశాలు అందే సమాజ నిర్మాణమే ఆయన ఆశయమని పేర్కొన్నారు.యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, బాబు జగజీవన్ రామ్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనముగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- మధిరరోడ్డులో గల డా"బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి!**

**- పూలమాలవేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు!**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఏప్రిల్.6

తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భారత దేశ మహానేత డా"బాబు జగజ్జీవన్ రామ్ 118.వ జయంతి సందర్భంగా ఫ్యాక్టరీ సెంటర్లోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,బాబు జగజ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి,సామాజిక న్యాయం కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు..సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అనంతరం ఆయన జీవితం, సాధనలు,దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నాయకులు ప్రసంగించారు. యువత ఆయన



ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బాబు జగజ్జీవన్ రామ్ కి జోహార్లు అర్పిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని సంకల్పం వ్యక్తం చేశారు.అలాగే సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొం దించుకోవాలని,ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించే దిశగా కలిసి పనిచేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు,పట్టణ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాన ులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రేపూడి గ్రామం ఎస్సీ కాలనీ నందు ఘనముగా డా"బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.6

ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం రేపూడిగ్రామం ఎస్సీ కాలనీ నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118.వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా
బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రామ్ అన్నగారిన వర్గాలకు.వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం కోసం కృషి చేసిన కృషి అపారమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మలమంటి ఏలియా,బాబు,సిహెచ్ జానకోటి, మలమంటే విజయరావ్, మనమంటే ఏసోబు,చింతరాల వెంకటేశ్వరరావు,మరియు యూత్ బాబురావు,రాబిన్ సన్, ప్రతాప్,మహేష్, వెంకటేశ్వరరావు,అచరావు,యేసు రత్నం,తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరోధం - ఆ తీర్పును పున సమీక్షించి ఎస్సీలుగా కొనసాగించాలి

**కొణిజర్ల గ్రామ క్రైస్తవ సంఘాలు శాంతి ర్యాలీ!**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,ఏప్రిల్.6

దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం సుప్రీంకోర్టు తీర్పును పునసమీక్షించిఎస్సీ లుగా కొనసాగించాలిని దళిత క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని మార్చి 24.వ తేదీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తీర్పును పునసమీక్షించి ఎస్సీ లుగా కొనసాగించాలని గంపలగూడెం మండలం కొనిజర్ల గ్రామంలో దళిత క్రైస్తవుల ఐక్యవేదిక మండల కన్వీనర్ కటుకూరి చక్రవర్తి ఆధ్వర్యంలో సాయంత్రం 6.గంటలకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది.గంపలగూడెం జడ్పిటిసి కోట సామ్యూల్,ఎస్సీసంక్షేమ సంఘం నాయకులు గద్దల ఆదాం పాల్గొని మాట్లాడుతూ ఆర్టికల్ 14.సమానత్వం,ఆర్టికల్ 15.వివక్షత నిషేధం,ఆర్టికల్ 25.మత స్వేచ్ఛ అంశాలు పరిగణంలోకి తీసుకోకుండా ఇచ్చిన తీర్పు




ద్వారా దళిత క్రైస్తవులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు . ఓసి,బీసీలు క్రైస్తవ్యం స్వీకరించిన వారికి రిజర్వేషన్లు ఎలా అమలవుతున్నాయి వారికి లేని నిబంధనలు ఎస్సీ లకు ఎందుకు వర్తించవు కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పిల్ దాకులు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీసంక్షేమ సంఘం నాయకులు దొడ్డ నారాయణ,మెరుగు రంజిత్ కుమార్,ఇలవరపు నాగార్జున్, ఇలవరపు ప్రభుదాస్,పుట్ట యోబు,ఇలవరపు చార్లెస్, ఇలవరపు ప్రసాద్ పాల్గొన్నారు.

# విస్సన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనముగా బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,ఏప్రిల్.6



విస్సన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో. తెలుగు తమ్ముళ్లు బాబు జగజ్జీవన్ రావు 118.వ(దివస్) జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.బాబు జగజ్జీవన్ రావు 1908.లో ఏప్రిల్ 5.న బీహార్ రాష్ట్రంలో సేహబాద్ జిల్లా ప్రస్తుతం భోజ్పురు చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు1935.వ సంవత్సరంలో అంటరానితనం మీద పోరాటం ప్రారంభించారుప్రముఖ స్వాతంత్ర సమరయోధులు,కార్మిక శాఖ మంత్రిగా,వ్యవసాయ శాఖ మంత్రిగా,మాజీ ఉప ప్రధానమంత్రి గా భారతదేశానికి సేవలు అందించారు.

# తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఘనముగా డా"బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.6

తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఘనముగా డా"బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు సందర్భంగా తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తిరువూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి మరియు పోలీస్ సిబ్బంది డా"బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వాళ్ళ అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు.ఆయన దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా,సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి మాట్లాడుతూ,డా"బాబు జగజీవన్ రామ్ సమానత్వం,మరియు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన ఆశయాలను అనుసరించడం ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.

# పడమట నరసాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా పార్టీ జండా పరిష్కరించిన

**- రాష్ట్ర సీనియర్ నాయకులు అన్నవరపు సత్యనారాయణ!**



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ జూలూరుపాడు న్యూస్,ఏప్రిల్.6

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, పడమట నరసాపురం గ్రామం (77వ వార్డు)ఈరోజు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని 77.వ వార్డులో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు అన్నవరపు సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమం సందర్భంగా పార్టీ స్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు,కీర్తిశేషులు కొదమూరు రాఘవయ్య చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఘటించారు.గ్రామంలోని పురాతన దిమ్మను పునరుద్ధరించి కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. కార్యక్రమం మొత్తం పండగ వాతావరణంలో సాగింది.
ఈ సందర్భంగా స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.మండల ప్రధాన కార్యదర్శి,నిమ్మటూరు రామారావుజిల్లా నాయకులు: తెల్లం నరసింహారావుమండల నాయకులు:నాగ శ్రీనివాసరావు,బాదావత్ వెంకటరామ్కార్యకర్తలు:ముక్తి కాంతారావు,రవి,సాంబ పాల్గొన్నారు.

# ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయంలో - జై భీమ్ సేవాదళం(భారత్)ఆధ్వర్యంలో ఘనముగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఏప్రిల్.6



ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయంలో జై భీమ్ సేవాదళం(భారత్)ఆధ్వర్యంలో ఘనముగా డా"బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు. ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జై భీమ్ సేవా దళం(భారత్)మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్న నాయకులు మన దేశ స్వాతంత్ర సమరయోధుడుగా సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్తగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత,జర్నలిస్ట్,మెహార్ బాబా,బహుజన సమాజ్ పార్టీ నాయకులు పత్తిపాటి మల్లయ్య, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము బాబురావు,అర్జునరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

